# టీఎస్‌పీఎస్సీ - గ్రూప్ II
## పేపర్ - I
## జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్
## మోడల్ పేపర్

**సమయం: 150 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

ఎ) సెప్టెంబరు 5 బి) అక్టోబరు 5 సి) నవంబరు 5 డి) డిసెంబరు 5

**2.** దేశంలోనే మొదటి అంధుల ఫ్రెండ్లీ రైల్వే స్టేషన్‌గా ఇటీవల ఏ రైల్వే స్టేషన్ రికార్డులకెక్కింది?

ఎ) మైసూరు బి) సికింద్రాబాద్ సి) విజయవాడ డి) చెన్నై

**3.** 2015 నోబెల్ ఆర్థికశాస్త్ర బహుమతి గ్రహీత-

ఎ) థామస్ లిండాల్ బి) ఆంగస్ డేటన్ సి) సతోషి ఒమురా డి) తకాకి కజిత

**4.** తెలంగాణ అర్థగణాంక శాఖ విడుదల చేసిన 'తెలంగాణ స్టేట్ ఎట్ ఎ గ్లాన్స్ – 2015' నివేదిక ప్రకారం తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి వెయ్యిమంది పురుషులకు మహిళల సంఖ్య ఎంత?

ఎ) 969 బి) 979 సి) 989 డి) 999

**5.** 'నుమాయిష్' లేదా 'ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్' గా పేరుగాంచిన ఎగ్జిబిషన్‌ను ప్రతి ఏడాది ఏ నగరంలో నిర్వహిస్తారు?

ఎ) బెంగళూరు బి) కోల్‌కతా సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

**6.** రిచర్డ్ వర్మ ప్రస్తుతం భారత్‌లో ఏ దేశ రాయబారిగా విధులు నిర్వహిస్తున్నారు?

ఎ) బ్రిటన్ బి) అమెరికా సి) రష్యా డి) చైనా

**7.** ఐక్యరాజ్యసమితి సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాల (ఎండీజీ)లో ఎన్ని అంశాలకు ప్రాధాన్యం ఇస్తారు?

ఎ) 2 బి) 4 సి) 6 డి) 8

**8.** ఏ సంవత్సరం నాటికి రాష్ట్రాన్ని సంపూర్ణ పారిశుద్ధ్య ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు 'స్వచ్ఛ తెలంగాణ' పేరుతో తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది?

ఎ) 2017 బి) 2018 సి) 2019 డి) 2020

**9.** ప్రభుత్వ గణాంకాల ప్రకారం తెలంగాణలోని ఏ జిల్లాలో అత్యధికంగా 25.8% ఇళ్లలో మరుగుదొడ్లు లేవు?

ఎ) ఆదిలాబాద్ బి) మహబూబ్‌నగర్ సి) నల్గొండ డి) మెదక్

**10.** కిందివారిలో తెలంగాణకు సంబంధించి స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ప్రచారకర్తగా ఎవరు ఉన్నారు?

ఎ) కల్వకుంట్ల కవిత బి) వి.వి.ఎస్.లక్ష్మణ్ సి) సుద్దాల అశోక్ తేజ డి) పై ముగ్గురూ

**11.** తల్లీబిడ్డల ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం 2015 జనవరి 1 నుంచి ప్రవేశపెట్టిన కార్యక్రమం?

ఎ) గిరి పుత్రిక బి) ఆరోగ్య లక్ష్మి సి) ఆరోగ్య కాంతి డి) ఆరోగ్య భాగ్య

12. 2015 నవంబరు 1న జాతీయ సంస్కృతి మహోత్సవాన్ని ఏ నగరంలో ప్రారంభించారు?

ఎ) ఢిల్లీ బి) వారణాసి సి) అహ్మదాబాద్ డి) పూరి

13. హీరో మోటోకార్ప్ సంస్థ మూల పురుషుడు, భారత ద్విచక్ర వాహన పరిశ్రమకు ఆద్యుడైన బ్రిజ్ మోహన్‌లాల్ ముంజాల్ 2015 నవంబరులో ఎక్కడ మరణించారు?

ఎ) ఢిల్లీ బి) కోల్‌కతా సి) ముంబయి డి) కాన్పూర్

14. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన 'మూడో జాతీయ విద్యా విధానం'పై వేసిన కమిటీకి ఎవరు నేతృత్వం వహిస్తున్నారు?

ఎ) శైలజా చంద్ర బి) సుధీర్ మన్కడ్

సి) టి.ఎస్.ఆర్.సుబ్రహ్మణ్యం డి) కృష్ణ దండేకర్

15. భారత రక్షణశాఖ మంత్రి మనోహర్ పారికర్ 2015 నవంబరులో ఏ దేశంలో పర్యటించారు?

ఎ) చైనా బి) అమెరికా సి) రష్యా డి) జపాన్

16. జాతీయ సూపర్ కంప్యూటింగ్ మిషన్‌లో భాగంగా దేశంలోని ప్రముఖ ఉన్నత విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధన కేంద్రాల్లో ఎన్ని సూపర్ కంప్యూటర్లను స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించింది?

ఎ) 53 బి) 63 సి) 73 డి) 83

17. 'బ్రాండ్ ఫైనాన్స్' సంస్థ 100 దేశాల బ్రాండు విలువలతో ఇటీవల విడుదల చేసిన 2015 వార్షిక నివేదికలో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది?

ఎ) 4 బి) 5 సి) 6 డి) 7

18. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన భారీ విమానం 'సీ–919' ను 2015 నవంబరులో ఏ దేశం ఆవిష్కరించింది?

ఎ) జపాన్ బి) చైనా సి) పాకిస్థాన్ డి) నేపాల్

19. దక్షిణ సూడాన్ రాజధాని నగరాన్ని గుర్తించండి.

ఎ) జుబా బి) సువా సి) అంకారా డి) హెల్సింకీ

20. భారత సంతతికి చెందిన హర్జిత్ సజ్జన్ ఇటీవల ఏ దేశ రక్షణ మంత్రిగా నియమితులయ్యారు?

ఎ) బంగ్లాదేశ్ బి) కెనడా సి) స్విట్జర్లాండ్ డి) సింగపూర్

21. 'ది ఎకనామిస్ట్' పత్రిక ప్రజా జీవనంలో మార్పుల కోసం కృషి చేసిన మొదటి 50 మందితో రూపొందించిన ప్రపంచ బహుముఖ ప్రజ్ఞాశీలుర జాబితాలో చోటు పొందిన భారతీయుడు?

ఎ) ఎ.ఆర్.రెహమాన్ బి) బిందేశ్వర్ పాథక్

సి) ఆనంద్‌కుమార్ డి) సుందర్శన్ పట్నాయక్

22. ఏ దేశం 2015 నవంబరులో అత్యయిక స్థితి విధించి తిరిగి ఎత్తివేసింది?

ఎ) మాల్దీవులు బి) నేపాల్ సి) పాకిస్థాన్ డి) బంగ్లాదేశ్

23. ఇటీవల ఏ దేశం తమ జైలులో ఉన్న నిషిద్ధ ఉగ్రవాద సంస్థ ఉల్ఫా అగ్రనేత అనూప్ చెతియాను భారత్‌కు అప్పగించింది?

ఎ) పాకిస్థాన్ బి) మయన్మార్ సి) మాల్దీవులు డి) బంగ్లాదేశ్

24. మయన్మార్ బ్రిటిషర్ల నుంచి ఎప్పుడు స్వాతంత్ర్యం పొందింది?

ఎ) 1942 బి) 1944 సి) 1946 డి) 1948

25. 'లా మెర్సీలైస్...' అనేది ఏ దేశ జాతీయ గీతం?

ఎ) అమెరికా బి) జర్మనీ సి) ఫ్రాన్స్ డి) జపాన్

**26.** జీ–20 దేశాల శిఖరాగ్ర సమావేశాన్ని 2015 నవంబరులో ఎక్కడ నిర్వహించారు?

ఎ) ఆస్ట్రేలియా (సిడ్నీ) బి) టర్కీ (అంట్యా) సి) స్పెయిన్ (మాడ్రిడ్) డి) కెనడా (ఒట్టావా)

**27.** మిషన్ కాకతీయ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని దాదాపు ఎన్ని చెరువులను పునరుద్ధరించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది?

ఎ) 16,000 బి) 26,000 సి) 36,000 డి) 46,000

**28.** తెలంగాణలోని ప్రాణహిత వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఏ జంతువులకు నెలవుగా ఉంది?

ఎ) కృష్ణ జింక బి) అడవిదున్న సి) చిరుతపులి డి) ఏనుగు

**29.** ప్రముఖ బౌద్ధ క్షేత్రం ఫణిగిరి తెలంగాణలోని ఏ జిల్లాలో ఉంది?

ఎ) కరీంనగర్ బి) వరంగల్ సి) నల్గొండ డి) మెదక్

**30.** తెలంగాణ ప్రభుత్వం 2014లో ఏ రోజున అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించింది?

ఎ) జూన్ 19 బి) జులై 19 సి) ఆగస్టు 19 డి) సెప్టెంబరు 19

**31.** బొకోహరామ్ ఉగ్రవాద సంస్థ ఏ దేశానికి చెందింది?

ఎ) బంగ్లాదేశ్ బి) నైజీరియా సి) పాకిస్థాన్ డి) కెన్యా

**32.** తెలంగాణ రాష్ట్ర రహదారి భద్రతా మండలి అధ్యక్షులుగా ఎవరు వ్యవహరిస్తారు?

ఎ) చీఫ్ సెక్రటరీ రాజీవ్ శర్మ బి) ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలి

సి) రవాణామంత్రి పి. మహేందర్‌రెడ్డి డి) ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు

**33.** 'ఆసరా' పథకం కింద రాష్ట్రంలోని బీడీ కార్మికులు ఒక్కొక్కరికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న నెలసరి జీవన భృతి ఎంత?

ఎ) రూ. 500 బి) రూ. 1000 సి) రూ. 1500 డి) రూ. 2000

**34.** తెలంగాణలో ఇటీవల కొత్తగా ఏర్పడిన పోలీసు కమిషనరేట్‌ను గుర్తించండి.

ఎ) వరంగల్ బి) నల్గొండ సి) మెదక్ డి) మహబూబ్‌నగర్

**35.** తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితికి సారథ్యం వహిస్తున్న బ్యాంకు ఏది?

ఎ) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

సి) ఐసీఐసీఐ బ్యాంక్ డి) ఆంధ్రాబ్యాంకు

**36.** ఎన్ని గజాల స్థలంలో గుడిసెలు, ఇళ్లు వేసుకున్న పేదలకు ఉచితంగా ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించి, పట్టాలివ్వాలని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది?

ఎ) 100 బి) 125 సి) 150 డి) 200

**37.** ఐక్యరాజ్యసమితిలో ప్రారంభంలో ఎన్ని సభ్యదేశాలు ఉన్నాయి?

ఎ) 31 బి) 41 సి) 51 డి) 61

**38.** సార్క్‌లో 8వ సభ్య దేశంగా చేరిన దేశాన్ని గుర్తించండి.

ఎ) బంగ్లాదేశ్ బి) శ్రీలంక సి) భూటాన్ డి) అఫ్గానిస్థాన్

**39.** ఆస్ట్రేలియా అధికార భాషను గుర్తించండి.

ఎ) ఆస్ట్రేలియన్ బి) ఫ్రెంచ్ సి) స్పానిష్ డి) ఇంగ్లిష్

**40.** నీలాద్రి వాగు తెలంగాణలోని ఏ జిల్లాలో ఉంది?

ఎ) ఖమ్మం బి) మెదక్ సి) మహబూబ్‌నగర్ డి) ఆదిలాబాద్

41. అధిక ఉష్ణోగ్రతలను కొలవడానికి ఉపయోగపడే పరికరం ఏది?

ఎ) థర్మామీటర్ బి) పైరోమీటర్ సి) ఆల్టీమీటర్ డి) హీలియోమీటర్

42. పరమాణు గడియారాల్లో ఏ మూలకాన్ని ఉపయోగిస్తారు?

ఎ) టంగ్‌స్టన్ బి) టైటానియం సి) సీజియం డి) కార్బన్

43. ఉష్ణోగ్రత పెరిగితే గాలిలో ధ్వని వేగం ఏ విధంగా ఉంటుంది?

ఎ) మారదు బి) పెరుగుతుంది సి) తగ్గుతుంది డి) పెరిగి తగ్గుతుంది

44. కింది ఏ కిరణాలను రాంట్‌జన్ కిరణాలు అంటారు?

ఎ) ఎక్స్ కిరణాలు బి) ఆల్ఫా కిరణాలు సి) బీటా కిరణాలు డి) పరారుణ కిరణాలు

45. హేబర్ విధానం ద్వారా ఏ పదార్థాన్ని తయారు చేస్తారు?

ఎ) యూరియా బి) అమ్మోనియా సి) వంటసోడా డి) సబ్బు

46. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ (ఐసీ) చిప్స్ తయారీలో ఉపయోగించే మూలకం ఏది?

ఎ) రాగి బి) జింక్ సి) సిలికాన్ డి) అల్యూమినియం

47. లిక్విడ్ పెట్రోలియం గ్యాస్‌లో ఉండే వాయువులు ఏవి?

ఎ) మీథేన్ + ఆక్సిజన్ బి) ఈథేన్ + బ్యూటేన్ సి) ఆక్సిజన్ + బ్యూటేన్ డి) ప్రొపేన్ + బ్యూటేన్

48. వెనిగర్‌లో ఉండే ఆమ్లం ఏది?

ఎ) టార్టారిక్ బి) ఎసిటిక్ సి) హైడ్రోక్లోరిక్ డి) సిట్రిక్

49. సునామీలు ఎక్కువగా సంభవించే సముద్రం ఏది?

ఎ) హిందూ మహాసముద్రం బి) అట్లాంటిక్ మహాసముద్రం

సి) పసిఫిక్ మహాసముద్రం డి) మధ్యధరా సముద్రం

50. హైదరాబాద్‌లోని కింది ఏ సంస్థ 'నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్ఎఫ్)' బలగాలకు శిక్షణ ఇస్తోంది?

ఎ) నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ బి) సెంట్రల్ ట్రయినింగ్ కాలేజ్

సి) నేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సెంటర్ డి) బీఎస్ఎఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్స్ రెస్పాన్స్

51. పాఠశాల విపత్తు నిర్వహణ ప్రణాళికలో అంతర్భాగాలు ఏవి?

ఎ) ప్రమాద గుర్తింపు, అంచనా బి) అధ్యాపకులను చైతన్యపరచడం

సి) యాజమాన్యాన్ని చైతన్యపరచడం డి) పైవన్నీ

52. పృథ్వి క్షిపణి నౌకాదళ వెర్షన్‌ను ఏ పేరుతో పిలుస్తున్నారు?

ఎ) సాగరిక బి) ధనుష్ సి) ఆకాష్ డి) అగ్ని

53. భారతదేశం 'పీఎస్ఎల్‌వీ – సీ30' రాకెట్ ద్వారా ప్రయోగించిన ఉపగ్రహం ఏది?

ఎ) ఐఆర్ఎస్‌పీ – 2 బి) రిసోర్స్ శాట్ సి) ఎడ్యుశాట్ డి) ఆస్ట్రోశాట్

54. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ దేనికి ఉద్దేశించింది?

ఎ) చెట్లు నాటడాన్ని ప్రోత్సహించేందుకు బి) పర్యావరణంపై పరిశోధనకు

సి) భూవివాదాలను పరిష్కరించేందుకు డి) పర్యావరణ, అడవుల వివాదాన్ని పరిష్కరించేందుకు

**55.** 2005, ఫిబ్రవరి 16న అమల్లోకి వచ్చిన వాతావరణ మార్పుల నియంత్రణకు ఉపయోగపడే 'క్యోటో ఒప్పందం' గడువు ఏ సంవత్సరంతో ముగిసింది?

ఎ) 2012 చివరికి | బి) 2010 నాటికి
సి) 2015 నవంబరు | డి) 2014 డిసెంబరు

**56.** కింది ఏ విద్యుత్‌ను 'గ్రీన్ పవర్' అంటారు?

ఎ) జల విద్యుత్ | బి) పవన విద్యుత్
సి) జియోథర్మల్ విద్యుత్ | డి) సోలార్ విద్యుత్

**57.** హైదరాబాద్‌లోని 'ల్యాబొరేటరీ ఫర్ ది కన్జర్వేషన్ ఆఫ్ ఎండేంజర్డ్ స్పీసీస్' సంస్థ దేని కోసం కృషి చేస్తోంది?

ఎ) శిలాజ జంతువులపై పరిశోధనకు
బి) అంతరించిపోతున్న జంతువుల రక్షణకు
సి) అంతరించిపోతున్న జంతువులను కృత్రిమ గర్భధారణ ద్వారా పునరుద్ధరించేందుకు
డి) జీవులను క్లోనింగ్ ద్వారా పునరుద్ధరించేందుకు

**58.** చేపల గురించి అధ్యయనం చేసే శాస్త్రం ఏది?

ఎ) సౌరాలజీ | బి) ఒఫియాలజీ | సి) సర్పెంటాలజీ | డి) ఇక్తియాలజీ

**59.** కింది ఏ జీవుల అస్థిపంజరాలు జమకూడి పగడపు దీవులను ఏర్పరుస్తాయి?

ఎ) సీలెంటరేటా | బి) పోరిఫెరా | సి) అనిలెడా | డి) ఇఖైనోడర్మేటా

**60.** చిక్కుడు జాతి మొక్కల వేరులో ఉండే ఏ బ్యాక్టీరియా గాలిలో ఉండే నత్రజనిని స్థాపిస్తుంది?

ఎ) లాక్టోబాసిల్లస్ | బి) క్లాస్ట్రీడియం | సి) స్ట్రెప్టోమైసిన్ | డి) రైజోబియం

**61.** కార్గిల్ కొండలు కింది ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?

ఎ) కారాకోరం శ్రేణి | బి) జస్కర్ శ్రేణి | సి) లడక్ శ్రేణి | డి) దుండువా శ్రేణి

**62.** కిందివాటిలో ట్రాన్స్ హిమాలయ నది ఏది?

ఎ) సట్లేజ్ | బి) గంగా | సి) యమునా | డి) చీనాబ్

**63.** దక్షిణ భారతదేశంలో ఎత్తైన శిఖరం ఏది?

ఎ) దొడబెట్ట | బి) అమరకంఠక్ | సి) అనైముడి | డి) పరాస్‌నాథ్

**64.** తోట పంటలకు అనుకూలమైన నేలలు ఏవి?

ఎ) ఒండ్రునేలలు | బి) నల్లరేగడి నేలలు | సి) లేటరైట్ నేలలు | డి) ఎర్రనేలలు

**65.** భారతదేశ మొత్తం సముద్రతీరరేఖ సుమారుగా ఎంత పొడవు ఉంటుంది?

ఎ) 7500 కి.మీ. | బి) 5900 కి.మీ. | సి) 7000 కి.మీ. | డి) 7700 కి.మీ.

**66.** కింది ఏ ప్రధాన ఓడరేవుకు రెండు వైపులా కొండలు ఆధారంగా ఉంటాయి?

ఎ) చెన్నై | బి) పనాజీ | సి) విశాఖపట్నం | డి) కోల్‌కత

**67.** మనదేశంలో భూకంపాల ప్రమాదం అధికంగా ఉన్న ప్రాంతాలు?

ఎ) ఉత్తర, ఈశాన్య, మధ్య | బి) మధ్య, దక్షిణ, పశ్చిమ
సి) పశ్చిమ, మధ్య, ఉత్తర | డి) ఈశాన్య, పశ్చిమ, దక్షిణ

**68.** మైకాల పర్వతాలు విస్తరించి ఉన్న రాష్ట్రం ఏది?

ఎ) రాజస్థాన్ బి) జమ్మూకశ్మీర్ సి) ఛత్తీస్‌గఢ్ డి) తమిళనాడు

**69.** వేసవి రుతుపవనాల వల్ల ఎక్కువ వర్షాన్ని పొందే ప్రాంతం?

ఎ) కోరమండల తీరం బి) ఈశాన్య రాష్ట్రాలు

సి) మధ్య భారతదేశం డి) పశ్చిమ హిమాలయాలు

**70.** అండమాన్ నికోబార్ దీవుల్లోని డెంకన్ పాస్ కింది ఏ దీవుల మధ్య ఉంటుంది?

ఎ) ఉత్తర, దక్షిణ అండమాన్లు బి) దక్షిణ, లిటిల్ అండమాన్లు

సి) ఉత్తర, మధ్య అండమాన్లు డి) మధ్య, దక్షిణ అండమాన్లు

**71.** తెలంగాణలో సన్‌ఫ్లవర్ పంట ఉత్పత్తి ఏ జిల్లాలో అధికంగా ఉంది?

ఎ) మెదక్ బి) వరంగల్ సి) ఆదిలాబాద్ డి) మహబూబ్‌నగర్

**72.** తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న రాష్ట్రవ్యాప్త 'ఏరియా నెట్‌వర్క్' పేరు ఏమిటి?

ఎ) టి–స్కాన్ బి) స్వాన్ సి) వై–ఫై డి) స్కైవే

**73.** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం 'పవర్‌లూమ్ క్లస్టర్' నిర్మాణానికి కేటాయించిన ప్రాంతం ఏది?

ఎ) హైదరాబాద్ బి) సిరిసిల్ల సి) పోచంపల్లి డి) నక్కపల్లి

**74.** నిజాంల కాలంలో తెలంగాణ ప్రాంతంలో నడిచిన రైల్వేవ్యవస్థను ఏమని పిలిచేవారు?

ఎ) నిజాం రైల్వే బి) నిజాం స్టేట్ రైల్వే

సి) నిజాం ఎస్టేట్ రైల్వే డి) ఉస్మాన్ అలీఖాన్ రైల్వే

**75.** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 'సింగరేణి థర్మల్ పవర్‌స్టేషన్'ను ఎక్కడ నిర్మించాలని నిర్ణయించారు?

ఎ) ఆదిలాబాద్ జిల్లా జైపూర్‌లో బి) ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో

సి) కరీంనగర్ జిల్లా రామగుండంలో డి) ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో

**76.** లక్నవరం చెరువు ఏ జిల్లాలో ఉంది?

ఎ) కరీంనగర్ బి) వరంగల్ సి) ఆదిలాబాద్ డి) మెదక్

**77.** తెలంగాణ ప్రభుత్వం టీఎస్-ఐపాస్ అనే కొత్త విధానాన్ని దేన్ని ఆకర్షించడానికి ప్రవేశపెట్టింది?

ఎ) పారిశ్రామిక వర్గాలను బి) సినిమా పరిశ్రమను

సి) నైపుణ్యులను డి) ఏదీకాదు

**78.** తెలంగాణ రాష్ట్ర వైశాల్యంలో వ్యవసాయ భూమి సుమారుగా ఎంత శాతం ఉంది?

ఎ) 43% బి) 25% సి) 55% డి) 70%

**79.** తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీల శాతం అధికంగా ఏ జిల్లాలో ఉంది?

ఎ) ఖమ్మం బి) ఆదిలాబాద్ సి) కరీంనగర్ డి) నల్గొండ

**80.** తెలంగాణలో రాగి ధాతువు కింది ఏ జిల్లాలో లభ్యమౌతుంది?

ఎ) ఖమ్మం బి) ఆదిలాబాద్ సి) వరంగల్ డి) నిజామాబాద్

**81.** గాంధీకి 'మహాత్మా' బిరుదుచ్చిన జాతీయ నాయకుడు ఎవరు?

ఎ) అబ్దుల్‌కలాం ఆజాద్ బి) తిలక్ సి) గోపాలకృష్ణ గోఖలే డి) రవీంద్రనాథ్ ఠాగూర్

**82.** పాండిచ్చేరిని వలికొండాపురం గవర్నర్ నుంచి కొనుగోలు చేసిన ఫ్రెంచ్ డైరెక్టర్ ఎవరు?

ఎ) ఫ్రాంకోయిన్ మార్టిన్ బి) బుస్సీ సి) డూప్లే డి) కౌంట్ డి లాలి

**83.** పదవీ విరమణ తర్వాత ఆత్మహత్య చేసుకున్న బెంగాల్ గవర్నర్ ఎవరు?

ఎ) హాల్‌వెల్ బి) వన్‌సిటార్ట్ సి) రాబర్ట్‌క్లైవ్ డి) వారన్ హేస్టింగ్స్

**84.** ఏ యుద్ధం తర్వాత ఆంగ్లేయులు 'ఇప్పుడు భారతదేశం మనదే' అని పేర్కొన్నారు?

ఎ) బక్సార్ యుద్ధం బి) రోహిల్లా యుద్ధం

సి) నాలుగో ఆంగ్లో మైసూరు యుద్ధం డి) రెండో ఆంగ్లో మరాఠా యుద్ధం

**85.** భారతదేశ మొదటి గవర్నర్ జనరల్ ఎవరు?

ఎ) రాబర్ట్ క్లైవ్ బి) వారన్ హేస్టింగ్స్ సి) విలియం బెంటింక్ డి) డల్హౌసీ

**86.** 1857 తిరుగుబాటును 'జాతీయ తిరుగుబాటు'గా అంగీకరించిన ఆంగ్లేయుడు ఎవరు?

ఎ) బెంజమిన్ డి జ్రేలి బి) కానింగ్ సి) డల్హౌసీ డి) పామ్మర్‌స్టోన్

**87.** రాజారామ్మోహన్ రాయ్ ఆలోచనలను వ్యతిరేకించి ధర్మసభ సంస్థను స్థాపించిన వ్యక్తి?

ఎ) శివనారాయణ అగ్నిహోత్రి బి) రాధాకాంత్‌దేవ్

సి) బి.ఎం. మలబారి డి) ఎన్.ఎం. జోషి

**88.** 1887లో ముస్లింలను కాంగ్రెస్‌లో చేరాలని కోరిన అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు ఎవరు?

ఎ) పి. ఆనందాచార్యులు బి) సురేంద్రనాథ్ బెనర్జీ సి) జార్జియూల్ డి) బద్రుద్దీన్ త్యాబ్జీ

**89.** ఏ కాంగ్రెస్ సమావేశంలో అతివాదులు, మితవాదులు విడిపోయారు?

ఎ) లక్నో బి) బెర్హాంపూర్ సి) సూరత్ డి) రాయ్‌ఘర్

**90.** మాంటేగ్ ప్రకటనను 'సూర్యుడు లేని సూర్యోదయం'గా పేర్కొన్న జాతీయ నాయకుడు ఎవరు?

ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ సి) అనీబిసెంట్ డి) గోపాలకృష్ణ గోఖలే

**91.** వైకోం సత్యాగ్రహానికి నాయకత్వం వహించిందెవరు?

ఎ) గాంధీ బి) టి.కె. మాధవన్ సి) నారాయణగురు డి) భాస్కర్ పిళ్లై

**92.** శాతవాహనుల కాలం నాటి సామాజిక విభజనకు ప్రాతిపదిక?

ఎ) వృత్తి బి) వర్ణం సి) మతం డి) ఏదీకాదు

**93.** మలి శాతవాహనులు, ఇక్ష్వాకుల కాలంలో నాగార్జునకొండ ఏ మతకేంద్రంగా ప్రసిద్ధి చెందింది?

ఎ) మహాయానం బి) హీనయానం సి) వజ్రయానం డి) జైనమతం

**94.** కుతుబ్‌షాహీల కాలం నాటి ప్రధాన ఎగుమతులు ఏవి?

ఎ) వస్త్రాలు బి) వజ్రాలు సి) ఆహారధాన్యాలు డి) వస్త్రాలు, వజ్రాలు

**95.** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పట్టుచీరల తయారీ పరిశ్రమకు ఏ ప్రాంతం ప్రసిద్ధి?

ఎ) గద్వాల్ బి) నారాయణపేట సి) కొత్తకోట డి) పోచంపల్లి

**96.** ఉత్తర భారతంలోని దేవాలయాల వాస్తు శిల్పశైలిని ఏమంటారు?

ఎ) నగర బి) ద్రవిడ సి) వేసర డి) హిందుస్థానీ

**97.** దక్కనీ చిత్రకళకు ప్రాణం పోసిన ప్రాంతం?

ఎ) హైదరాబాద్ బి) నిర్మల్ సి) ఔరంగాబాద్ డి) ఏదీకాదు

**98.** పేరిణీ నృత్యాన్ని ఏ సమయంలో చేసేవారని ప్రతీతి?

ఎ) వివాహాది శుభకార్యాలు
బి) యుద్ధరంగానికి వెళ్లేముందు
సి) వినోద సమయాల్లో
డి) ఉత్సవాలు, జాతరలు

**99.** తెలంగాణ ప్రభుత్వం వేటిని రాష్ట్ర పండుగలుగా ప్రకటించింది?

1. బోనాలు
2. బతుకమ్మ
3. గొబ్బెమ్మ
4. బొడ్డెమ్మ

ఎ) 1, 2
బి) 2, 3
సి) 3, 4
డి) 1, 4

**100.** అక్కమహాదేవి గుహలు ఏ జిల్లాలో ఉన్నాయి?

ఎ) మహబూబ్‌నగర్
బి) నల్గొండ
సి) కర్నూలు
డి) మెదక్

**101.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థానకవిగా గౌరవం పొందినవారు ఎవరు?

ఎ) సి.నారాయణరెడ్డి
బి) చెల్లపిల్ల వేంకటశాస్త్రి
సి) దాశరథి కృష్ణమాచార్యులు
డి) దాశరథి రంగాచార్యులు

**102.** స్వాతంత్ర్యపూర్వ దశలో గ్రామీణ భారతదేశంలో కులాంతర సంబంధాలను ప్రధానంగా ప్రభావితం చేసిన అంశం?

ఎ) ప్రాబల్యం, అన్యోన్య భావ సంబంధాలు
బి) సేవల ఆదాయ ప్రధానాలు
సి) పాలక శిష్ట జనులతో మైత్రి సంబంధాలు
డి) సైన్స్ ఆఫ్ బిలాంగింగ్‌నెస్ మీద ఆధారపడిన సంబంధాలు

**103.** కులతత్వం అంటే?

ఎ) సొంత కులం పట్ల పక్షపాతం
బి) అన్ని కులాల పట్లా పక్షపాతం
సి) సొంత కులం పట్ల పక్షపాతం – ఇతర కులాల పట్ల విరోధం
డి) కొన్ని కులాల పట్ల పక్షపాతం

**104.** వికలాంగుల గురించి సరికాని అంశం?

ఎ) వికలాంగులు అనే అంశం కేంద్ర జాబితాలో ఉంది
బి) 1981లో వికలాంగుల మొదటి జనాభా లెక్కలు ప్రారంభించారు
సి) వికలాంగుల పెరుగుదల రేటు గ్రామీణ ప్రాంతం కంటే పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ
డి) వికలాంగుల సంఖ్య గ్రామీణ ప్రాంతం కంటే పట్టణ ప్రాంతంలో తక్కువ

**105.** వికలాంగులకు సంబంధించి సరైన వాక్యం?

1) దేశ మొత్తం జనాభాలో అధిక వైకల్య జనాభా ఉన్న రెండో రాష్ట్రం అవిభాజిత ఆంధ్రప్రదేశ్
2) దేశంలో తక్కువ వైకల్య జనాభా ఉన్న రెండో రాష్ట్రం కేరళ-ఆంధ్రప్రదేశ్
3) తెలంగాణలో వైకల్యం సగటు జాతీయ సగటు కంటే తక్కువ
4) దేశ జనాభాలో వికలాంగుల జనాభా – 2.68 కోట్లు

ఎ) 1, 2, 3
బి) 1, 2, 4
సి) 1, 2, 3, 4
డి) 1, 3, 4

**106.** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?

ఎ) డిసెంబరు 3 బి) డిసెంబరు 4 సి) డిసెంబరు 5 డి) డిసెంబరు 6

**107.** వృద్ధులు ఏ చట్టం ప్రకారం తన సంతానం నుంచి సహాయం పొందుతున్నారు?

ఎ) హిందూ దత్తత నిర్వహణ చట్టం – 1956 బి) హిందూ చట్టం – 1955

సి) వితంతు చట్టం డి) వృద్ధుల చట్టం

**108.** వృద్ధుల గురించి సరైన వాక్యం?

ఎ) ఆర్థిక భద్రత లేకపోవడం

బి) సమాజంలో గౌరవాన్ని కోల్పోవడం

సి) పౌష్ఠికాహారం తీసుకోలేకపోవడం

డి) వృద్ధులను యువతరం ఆదరించడం

ఎ) 1, 2, 3 బి) 2, 3, 4 సి) 1, 2, 4 డి) 1, 3, 4, 2

**109.** కింది వర్ణవ్యవస్థను సామాజిక అంతస్థుల పరంగా అవరోహణ క్రమంలో రాయండి.

ఎ) బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు

బి) బ్రాహ్మణులు, వైశ్యులు, క్షత్రియులు, శూద్రులు

సి) శూద్రులు, వైశ్యులు, క్షత్రియులు, బ్రాహ్మణులు

డి) శూద్రులు, క్షత్రియులు, వైశ్యులు, బ్రాహ్మణులు

**110.** పక్షి ఖండం అని దేనికి పేరు?

ఎ) ఆసియా బి) ఐరోపా

సి) ఆఫ్రికా డి) దక్షిణ అమెరికా

**111.** అత్యధిక ఉపగ్రహాలు కలిగిన గ్రహం ఏది?

ఎ) శని బి) అంగారకుడు సి) జూపిటర్ డి) యురేనస్

**112.** 'ఐసో థెర్మ్' అనే సమాన విలువలను తెలిపే రేఖ దేనికి సంబంధించింది?

ఎ) ఉష్ణోగ్రత బి) ఎత్తు సి) వర్షాలు డి) సముద్ర లోతు

**113.** 'బిండిబాలు' అనే మానవజాతి ప్రజలు నివసించే ప్రాంతం ఏది?

ఎ) ఆస్ట్రేలియా బి) కెనడా సి) నార్వే డి) అంటార్కిటికా

**114.** భూమిలోని పొరలను పై నుంచి కిందికి ఉన్న సరైన వరుస క్రమాన్ని గుర్తించండి.

ఎ) మాంటిల్, కోర్, క్రస్ట్ బి) క్రస్ట్, మాంటిల్, కోర్

సి) కోర్, మాంటిల్, క్రస్ట్ డి) మాంటిల్, క్రస్ట్, కోర్

**115.** కింది ఏ దేశానికి భూకంపాల బెడద లేదు?

ఎ) అమెరికా బి) చిలీ సి) జపాన్ డి) ఆస్ట్రేలియా

**116.** దక్షిణ ధృవంలో సూర్యుడి రంగుల కాంతులను ఏమంటారు?

ఎ) అరోరా ఆస్ట్రాలిసిస్ బి) అరోరా బోరియాలసిస్

సి) సన్‌రైజెస్ డి) సన్‌క్రంచ్

**117.** ప్రపంచంలో పొడవైన పర్వత వరుస ఏది?

ఎ) ఆండిస్ బి) ఆల్ఫ్స్ సి) అట్లాస్ డి) హిమాలయాలు

**118.** ఏ చర్యల వల్ల 'బ్లో హోల్స్' అనే భూస్వరూపాలు ఏర్పడతాయి?

ఎ) సముద్రకోత బి) పవనకోత

సి) నదీకోత డి) అంతర్జాలకోత

**119.** పవనవేగం దేనిపై ఆధారపడి ఉంటుంది?

ఎ) కొరియాలిస్ బలం బి) భూభ్రమణం

సి) పీడన ప్రవణత డి) సూర్యచంద్రుల బలాలు

**120.** ఏ అక్షాంశాలను 'గర్జించే నలభైలు' అని అంటారు?

ఎ) 40° ఉత్తర అక్షాంశం బి) 40° దక్షిణ అక్షాంశం

సి) 40° ఉత్తర, దక్షిణ అక్షాంశం డి) ఏదీకాదు

**121.** కింది శ్రేణిలో తర్వాత వచ్చే సంఖ్య ఏది?

1440, 720, 240, 60, 12, .....

ఎ) 4 బి) 3 సి) 2 డి) 1

**122.** ఒక సంకేత భాషలో STABILISE ను UYCDKNUG గా రాస్తే CRICKET ను ఏ విధంగా రాయవచ్చు?

ఎ) ETKFMVG బి) ESLEMGV సి) ETKATCR డి) ETKEMGV

**123.** ఒక కుటుంబ గ్రూప్ ఫొటోలో తండ్రి కుమారుడికి ఎడమవైపు, తాతకు కుడివైపు కూర్చున్నాడు. తల్లి... కుమార్తెకు కుడివైపు, తాతకు ఎడమవైపు కూర్చుంది. అయితే ఫొటోలో మధ్యలో ఉన్నవారు ఎవరు?

ఎ) కుమారుడు బి) తాత సి) తండ్రి డి) తల్లి

**124.** A, B, C, D, E, F, G లు ఒక కుటుంబంలోని సభ్యులు. వారిలో నలుగురు పెద్దవారు, ముగ్గురు చిన్నపిల్లలు. F, G లు బాలికలు; A, D లు సోదరులు. A డాక్టరు; E ఇంజినీర్. E ఇద్దరి సోదరుల్లో ఒకరిని వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు పిల్లలు. B, D ని వివాహం చేసుకున్నారు. F, B యొక్క కుమార్తె అయితే C ఎవరు?

ఎ) G యొక్క సోదరుడు బి) F యొక్క తండ్రి

సి) E యొక్క కుమార్తె డి) A యొక్క కుమారుడు

**125.** అయిదుగురు బాలురు ఒక టోర్నమెంటులో పాల్గొంటున్నారు. ప్రతి ఒక్కరూ, మిగిలినవారిలో తప్పనిసరిగా ఆటల్లో పాల్గొనాలి. అయితే వారు ఆడాల్సిన మొత్తం ఆటలెన్ని?

ఎ) 4 బి) 5 సి) 8 డి) 10

**126.** కింది పాచికల్లో 1కి ఎదురుగా ఉండే అంకె ఏది?




ఎ) 2 బి) 3 సి) 4 డి) 5

**127.** ఆంగ్ల భాషలో పెద్ద అక్షరాలైన A, B, ...., Z లను అద్దంలో చూస్తే ఒకేలా కనిపించే అక్షరాలు ఎన్ని?

ఎ) 9 బి) 10 సి) 11 డి) 12

**128.** అనిల్ కంటే అశోక్ పొట్టి. సుధీర్ కంటే సునీల్ పొడుగు. అందరికంటే పొట్టివారు ఎవరు?

**స్టేట్‌మెంట్స్:** I. సుధీర్ కంటే అనిల్ పొట్టివాడు.

II. సునీల్ కంటే అనిల్ పొడుగువాడు.

ఎ) I మాత్రమే సమాధానం కనుక్కోవడానికి సరిపోతుంది

బి) II మాత్రమే సరిపోతుంది

సి) I, II సరిపోతాయి

డి) I, II సరిపోవు

**129.** **ప్రకటన:** ఆత్మవిశ్వాసం అనేది విజయానికి మూలస్తంభం లాంటిది.

**ఊహనలు:** I. విజయానికి ఆత్మవిశ్వాసం తప్ప ఇంకేమీ అవసరం లేదు.

II. ఆత్మవిశ్వాసం ఉన్న వ్యక్తి సొంతంగా నిర్ణయాలు తీసుకుంటాడు.

ఎ) I మాత్రమే అనుసరిస్తుంది    బి) II మాత్రమే అనుసరిస్తుంది

సి) I, II అనుసరిస్తాయి    డి) I, II అనుసరించవు

**130.** **ప్రకటనలు:** 1) అన్ని బస్సులు విమానాలు

2) అన్ని విమానాలు ఓడలు

**నిర్ణయాలు:** I. కొన్ని ఓడలు బస్సులు

II. అన్ని బస్సులు ఓడలు

ఎ) I మాత్రమే అనుసరిస్తుంది    బి) II మాత్రమే అనుసరిస్తుంది

సి) I, II అనుసరిస్తాయి    డి) I, II అనుసరించవు

**(131 – 133): కింది దత్తాంశం ఆధారంగా ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.**

100 మంది విద్యార్థులున్న ఒక తరగతిలో భౌతిక, రసాయనశాస్త్రంలో వచ్చిన మార్కుల వివరాలను పట్టికలో ఇచ్చారు.

| మార్కులు(50) / సబ్జెక్టు | 40, అంతకంటే ఎక్కువ | 30, అంతకంటే ఎక్కువ | 20, అంతకంటే ఎక్కువ | 10, అంతకంటే ఎక్కువ | 0, అంతకంటే ఎక్కువ |
|---|---|---|---|---|---|
| భౌతికశాస్త్రం | 9 | 32 | 80 | 92 | 100 |
| రసాయనశాస్త్రం | 4 | 21 | 66 | 81 | 100 |
| సరాసరి | 7 | 27 | 73 | 87 | 100 |

**131.** మొత్తం మీద 40% కంటే తక్కువ స్కోర్ వచ్చినవారి సంఖ్య?

ఎ) 13    బి) 19    సి) 20    డి) 27

**132.** భౌతికశాస్త్రంలో పై చదువులకు అర్హత కోసం ఆయా సబ్జెక్టుల్లో కనీసం 60% రావాలి. ఎంతమందికి ఆ అర్హత లభించింది?

ఎ) 27    బి) 32    సి) 34    డి) 41

**133.** రసాయనశాస్త్రంలో 30 మార్కులు వచ్చినవారికి, మొత్తం మీద 30 మార్కులు వచ్చినవారికి వ్యత్యాసం ఎంత?

ఎ) 3    బి) 4    సి) 5    డి) 6

**134.** ఒక వ్యక్తి వాయవ్యం వైపు చూస్తూ గడియారపు సవ్యదిశలో 90° తిరిగి, అపసవ్యదిశలో 135° తిరిగాడు. ప్రస్తుతం అతడు ఏ దిశలో ఉన్నాడు?

ఎ) తూర్పు    బి) పడమర    సి) ఉత్తరం    డి) దక్షిణం

**135.** ఒక తరగతిలో విద్యార్థులు వరుసగా నిల్చుని ఉన్నారు. ఒక విద్యార్థి ర్యాంకు ఎడమవైపు నుంచి, కుడివైపు నుంచి 19వ ర్యాంకు అయితే ఆ వరుసలో మొత్తం విద్యార్థులు ఎంతమంది?

ఎ) 36 బి) 37 సి) 38 డి) 39

**136.** I saw a ...... of cows in the field.

ఎ) Flight బి) Flock సి) Herd డి) Group

**137.** The grapes are now ...... enough to be picked.

ఎ) Mature బి) Amateur సి) Ripe డి) Ready

**138.** She has not recovered fully ........ the shock of his failure.

ఎ) Against బి) From సి) Off డి) Of

**139.** I have been informed that the two brothers have fallen .........

ఎ) Upon బి) Over సి) Through డి) Out

**140.** My uncle decided to take ...... and my sister to the market.

ఎ) I బి) My సి) Me డి) Myself

**141.** Piyush behaves strangely at times and, therefore, nobody gets ...... with him.

ఎ) Along బి) In సి) On డి) By

**142.** Rohan and Rohit are twin brothers, but they do not look ........

ఎ) Different బి) Unique సి) Alike డి) Likely

**143.** The pencil and paper ........ on your desk

ఎ) Is బి) Are సి) To be డి) Be

**144.** “Don’t be nasty” he said

ఎ) He asked me not to be nasty బి) He told me not to be nasty

సి) He urged me not to be nasty డి) He told me not to be nasty

**145.** “Where have you been?” he asked me

ఎ) He asked me where I have been బి) He requested me where I have been

సి) He told me where I have been డి) He asked me where I had been

**146.** SEGREGATE ................... (meaning)

ఎ) Disconnect బి) Seclude సి) Disunite డి) Separate

**147.** Sam repaired the car.

ఎ) The car was repaired by Sam. బి) The car was being repaired by sam

సి) This car was repairing sam డి) Sam is repairing car

**148.** He is the ........ of the two.

ఎ) Tall బి) Taller

సి) Tallest డి) Big

**149.** Which of the following is correct?

ఎ) I am having two brothers

బి) I am own a car

సి) I am a engineer

డి) I am a business man

**150.** Spot the error.

ఎ) One of

బి) my friend

సి) is going

డి) to abroad

## KEY

1-డి; 2-ఎ; 3-బి; 4-డి; 5-సి; 6-బి; 7-డి; 8-సి; 9-ఎ; 10-డి; 11-బి; 12-ఎ; 13-ఎ; 14-సి; 15-సి; 16-సి; 17-డి; 18-బి; 19-ఎ; 20-బి; 21-బి; 22-ఎ; 23-డి; 24-డి; 25-సి; 26-బి; 27-డి; 28-ఎ; 29-సి; 30-సి; 31-బి; 32-డి; 33-బి; 34-ఎ; 35-బి; 36-బి; 37-సి; 38-డి; 39-డి; 40-ఎ; 41-బి; 42-సి; 43-బి; 44-ఎ; 45-బి; 46-సి; 47-డి; 48-బి; 49-సి; 50-ఎ; 51-డి; 52-బి; 53-డి; 54-డి; 55-ఎ; 56-బి; 57-సి; 58-డి; 59-ఎ; 60-డి; 61-బి; 62-ఎ; 63-సి; 64-సి; 65-ఎ; 66-సి; 67-ఎ; 68-సి; 69-బి; 70-బి; 71-ఎ; 72-బి; 73-సి; 74-బి; 75-ఎ; 76-బి; 77-ఎ; 78-ఎ; 79-ఎ; 80-ఎ; 81-డి; 82-ఎ; 83-సి; 84-డి; 85-సి; 86-ఎ; 87-బి; 88-డి; 89-సి; 90-ఎ; 91-బి; 92-ఎ; 93-ఎ; 94-డి; 95-డి; 96-ఎ; 97-ఎ; 98-బి; 99-ఎ; 100-ఎ; 101-సి; 102-ఎ; 103-సి; 104-ఎ; 105-డి; 106-ఎ; 107-ఎ; 108-ఎ; 109-ఎ; 110-డి; 111-ఎ; 112-ఎ; 113-ఎ; 114-బి; 115-డి; 116-ఎ; 117-ఎ; 118-ఎ; 119-బి; 120-ఎ; 121-సి; 122-ఎ; 123-బి; 124-డి; 125-డి; 126-బి; 127-సి; 128-ఎ; 129-డి; 130-సి; 131-డి; 132-బి; 133-డి; 134-బి; 135-బి; 136-సి; 137-సి; 138-బి; 139-డి; 140-సి; 141-ఎ; 142-సి; 143-బి; 144-సి; 145-డి; 146-డి; 147-ఎ; 148-బి; 149-డి; 150-బి.